www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 10 ఫిబ్రవరి 2024
5
అన్నమయ్య



ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మదనపల్లి

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్లను యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ అనేది జిపిఎస్‌గా మార్చినంత మాత్రాన ఉద్యోగ ఉపాధ్యాయులకు వచ్చే లాభమేమీ లేదని తెలిపారు. కేవలం ప్రభుత్వం సిపిఎస్ ఉపాధ్యాయులకు జమ చేస్తున్న 10 శాతం కాంట్రిబ్యూషన్ అమౌంట్ నుండి తప్పించుకోవడానికి కొత్త నాటకం జిపిఎస్‌కు తెరతీసారని తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులందరూ ఒపిఎస్‌ను బలపరిచే పార్టీలకు ఓటు వేసి గెలిపించుకోవాలని అలా జరిగితేనే ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని పేర్కొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు


మామిడి చెట్లకు కనిపించని పూత

మామిడి కొమ్మా... పూత ఏదమ్మా

మూడేళ్లుగా పంట దిగుబడి తగ్గిన వైనం - ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున మామిడి తోటల పెంపకం ఎక్కువగా ఉంది. ఎంతో ఆశగా వేలాది ఎకరాలలో మామిడి తోట సాగు చేస్తున్న రైతాంగానికి నాలుగేళ్లుగా పంట దిగుబడి లేక ఆర్థికంగా నష్టపోతున్నారు. గతంలో 2020 నుండి 2022 చివరి వరకు దాదాపు రెండేళ్ల పాటు కరోనా లాక్‌డౌన్ కారణంగా రైతులు డీలాపడ్డారు. ఈ ఏడాదన్నా రైతులు మామిడి పంట ఆశించిన స్థాయిలో నేటికీ కూడా మామిడి పూత కనపడకుండా పోవడం రైతుల పాలిట శాపంగా మారింది. చాలా ప్రాంతాల్లో మామిడి తోటలో చెట్లకు తెగులు, నల్ల మంగుతో పాటు పూత కూడా అనుకున్నంత స్థాయిలో రాలేదు. ఫిబ్రవరి నెలకు భారీగా తోటలన్నీ పూతలతో కలకలాడాల్సిన పరిస్థితి గతంలో ఉండేది. అయితే నేడు పూత కనపడకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. ఇక్కడి నుండి చెన్నయ్, ముంబయి, బెంగళూరు, హైదరాబాదు తదితర ప్రాంతాలకు మామిడి కాయలను ఎగుమతి చేస్తారు. గతంలో మామిడి పంటను కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇచ్చి వారి తోటలను ముందస్తుగానే కొనుగోలు చేసేవారు. కానీ నేడు పూత కనపడకపోడం కొనుగోలుదారులు కూడా ఎవరు ఉత్సాహం చూపలేదు. మామిడి రైతులు దిగాలిపడ్డారు. చెట్లకు మందు కొట్టేందుకు అయ్యే కూలీలు ఖర్చులు కూడా అధికమయ్యాయి. పెనుభారంగా ఈసారి మామిడి కాపు మారింది. ఏది ఏమైనప్పటికీ అనుకున్నంత స్థాయిలో మామిడి పంట అన్నమయ్య జిల్లాలో మామిడి పూత రాకపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు.

మల్లెపూలతో సింగారించినట్లుగా మామిడి చెట్లు పూతతో కళకళలాడుతూ కనిపించాల్సిన కాలమిది. రకాలు ఆధారంగా నవంబరు నుంచి డిసెంబరు నెలాఖరు వరకు పూత పట్టాలి. జనవరిలో గుత్తులుగా విరగ్గాయాలి. ఇంత వరకూ జిల్లాలో ఎక్కడా ఈ పరిస్థితి కనరావడం లేదు. దీని ప్రభావం మామిడి దిగుబడిపై పడనుంది. మామిడి కొమ్మకు ఏమైందో..మధుర ఫలం దక్కుతుందో లేదోనని ఇటు రైతుల్లో.. అటు వ్యాపారుల్లో గుబులు రేగుతోంది.

35,867 హెక్టార్లలో మామిడి సాగు

జిల్లా వ్యాప్తంగా 35,863 హెక్టార్లలో మామిడి పంటను రైతులు సాగు చేశారు. రైల్వేకోడూర్‌లో 3,687 హెక్టార్లు, టి.సుండుపల్లెలో 3,036, చిన్నమండెంలో 2,500, లక్కిరెడ్డిపల్లిలో 2,400, వీరబల్లిలో 2,105, కంభంవారిపల్లెలో 1,850, చిట్వేలిలో 1,760, గుర్రంకొండలో 1,658, రామాపురంలో 1,433, పీలేరులో 1,400, కలకడలో 1,378, పెనగలూరులో 1,352, సంబేపల్లిలో 1,230, వాల్మీకిపురంలో 1,150, కలికిరిలో 1,090, గాలివీడులో 9,020, రాయచోటిలో 890, నిమ్మనపల్లిలో 820, పెద్దమండ్యంలో 784, నందలూరులో 712, ఓబులవారిపల్లిలో 650, రామసముద్రంలో 600, మదనపల్లిలో 690, రాజంపేటలో 374, కురబలకోటలో 300, తంబళ్లపల్లెలో 300, బి.కొత్తకోటలో 286, మొలకలచెరువులో 250, పెద్దతిప్పసముద్రంలో 217, పుల్లంపేటలో 196 హెక్టార్లలో మామిడి పంటను రైతులు సాగు చేశారు.

అధికంగా ఖర్చవుతోంది



మామిడి పంట సాగు చేయాలంటే అధిక ఖర్చు వస్తుంది. మామిడి చెట్లకు దుక్కి, నీరు కట్టడం, ఎరువులకు అధికంగా ఖర్చవుతోంది. కూలీలు కూడా ఎక్కువయ్యాయి. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. జనవరి, ఫిబ్రవరి మాసంలోని వ్యాపారస్తులు మామిడి తోటలను కొనేవారు. ఈసారి ఫిబ్రవరి నెల వచ్చినా కూడా వ్యాపారస్తులు తోటవైపు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలి.

- సుబ్బారెడ్డి రైతు, పెద్దకాలవపల్లి, రాయచోటి.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



జిల్లాలో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. మామిడి చెట్లకు పూత ఆరకొరగా ఉన్నా ఆ పూత కూడా రాలిపోవడం రైతన్నలను ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి. మామిడి సాగు చేసిన రైతులను గుర్తించి నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలి.

- సిరిపురి రామచంద్ర, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాయచోటి

ఈ ఏడాది పూత తక్కువ



వాతావరణం మార్పిడి వలన ఈ ఏడాది పూత తక్కువగా వచ్చింది. వర్షాలు కూడా తక్కువగానే పడ్డాయి. జిల్లాలో మామిడి పంటకు 20 శాతం మాత్రమే పూత వచ్చింది. 10, 15 రోజులు వరకు 35 శాతం పుత వచ్చే అవకాశం ఉంది. మిల్టి స్ప్రే చేయాలి.1 లీటర్‌కు 10 గ్రాములు వేయాలి. వచ్చిన పూతను నిలుపుకోవాలి. ఈ సారి పూత తక్కువగా వచ్చే అవకాశం ఉంది.

- పి.రవి చంద్రబాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, రాయచోటి.

16న నిరసనను జయప్రదం చేయండి

వామపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల నాయకులు పిలుపు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా నాయకులు ఎ.రామాంజులు, సిరిపురి రామచంద్ర, డి.భాగ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని చెప్పారు. ఒకవైపున పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే దేశ సంపదను అంబానీ, అదాని వంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించిన నరేంద్ర మోడీ రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాల రాశారని మండిపడ్డారు. అదానీ అంబానీలను కుబేరులను చేసి, రైతులను, వ్యవసాయ కార్మికులను అప్పులు పాలు చేశారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్ల చట్టాలు తీసుకు వచ్చారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. నిరంకుశ పరిపాలన సాగిస్తున్న కేంద్ర బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం అవ్వాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ రాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని అన్నారు. రైతుల రుణాలు మాఫీ చేసేం దుకు రుణ ఉపశమన చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచి, వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరువు తుపాన్ నష్టపరిహారాలను ఇన్‌పుట్ సబ్సిడీలను రైతులకు వెంటనే ఇవ్వాలని చెప్పారు. రైతులందరికీ పంటల బీమా కల్పించాలని కోరారు. 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె గ్రామీణ ప్రాంత బంద్ జయప్రదం కోసం జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు అరుణ, సురేఖ, ఇర్షాద్, రమీజా, తహరున్నీసా, లక్ష్మిదేవమ్మ పాల్గొన్నారు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : 'చింతల'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ప్రజాశక్తి-వాల్మీకిపురం

వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో వైస్ ఎంపిపి వెంకటరమణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులు త్వరతిగతిన లబ్ధిదారలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఖాతిజున్ కుబ్రా, ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి కిరణ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, ఆర్‌బికె చైర్మన్ నీళ్లభాస్కర్, వివిధశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మన్నూరు ఇండోర్ అకాడమీలో ఈ నెల 11వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు బిఎ కింగ్ బ్యాడ్మింటన్ వారి మూడవ వార్షికోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా ఓపెన్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తామని మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు పేర్కొన్నారు. శుక్రవారం యల్లటూరు భవన్‌లో టోర్నమెంట్ కమిటీ సభ్యులకు యల్లటూరు శివరామరాజు టోర్నమెంట్ నిర్వహణ, నగదు బహుమతులకు సంబంధించిన నగదును అందజేశారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రథమ బహుమతిగా రూ.8 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు తృతీయ బహుమతిగా రూ.3 వేలు, 4వ బహుమతిగా రూ.2 వేలు నగదును అందజేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులు, నిర్వాహకులు అందరికీ భోజన వసతి కూడా కల్పించామని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోరారు. క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, వినోద్ కుమార్, షేక్ ముబారక్, నరేష్, కటారు బాబు, కెఆర్, రాజా ఆచారి, రాజేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తు అందజేస్తున్న మన్సూర్ అలీఖాన్

రాయచోటి అసెంబ్లీకి అలీఖాన్ దరఖాస్తు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్, ప్రముఖ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ రాయచోటి అసెంబ్లీ టికెట్ కోసం శుక్రవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పిసిసి చీఫ్ వైఎస్.షర్మిల పిలుపుతో కాంగ్రెస్ పార్టీ నేతలు దర్బార్‌బాషా, యహియాబాషాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయితో పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం నిరంతరం శ్రమిస్తూ వస్తున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాయచోటి అసెంబ్లీతో పాటు రాజంపేట పార్లమెంట్ స్థానానికి కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో పలువురు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తులను అందజేశానని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లోని కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టిందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా వైసిపి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకత, ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎటువంటి మేలు చేయని తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తాయని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో పిసిసి చీఫ్ వైఎస్.షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రాభివృద్ధికే మొదటి ఓటు : 'రేవూరి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఆంధ్ర రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి చేయగలిగే నాయకుడికే ఓటు వేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమంలో భాగంగా బత్యాల భవన్‌లో నూతన (మొదటి) ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే నాయకుడు చంద్రబాబేనని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా, విద్య, ఉపాధి, వైద్యం, భద్రత లభించాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ ఛాంపియన్లు పసుపులేటి ప్రవీణ్, శ్రీను, జ్యోతి శివ, నవీన్, శివ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎంవిఐ



మాట్లాడుతున్న ఎంవిఐ విజయకుమారి

ప్రజాశక్తి-పీలేరు

వాహనాలు నడిపే సమయంలో మెళకువలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయ కుమారి, సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్‌టిఒ కార్యాలయంలో ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లయన్స్ క్లబ్ వారు వాహనదారులకు కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు కానీ, రవాణా శాఖ వారు కానీ వాహన చోధకుల మేలుకోరి నియమ నిబంధనలు పాటించేట్టు సూచిస్తారన్నారు. యువత నిబంధనలను పాటించాలని కోరారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పీలేరు పరిసర ప్రాంతాల్లో అనేక రకాల సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, భద్రత మాసోత్సవాల సందర్భంగా కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సభ్యులైన షి సంస్థ అధ్యక్షులు డాక్టర్ పివిఎస్ లక్ష్మి మాట్లాడుతూ వాహనదారులు మనసును ఆందోళన వైపు మళ్ళించకుండా జాగ్రత్తగా నడపాలని తెలి పారు. షి సంస్థ న్యాయ సలహాదారు డాక్టర్ రాయల సుధాకర్ మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం విలువైనదన్నారు. పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రమాదాలకు గురికావద్దని హెచ్చరించారు. బి.ఆనంద్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి వాహనదారులకు కంటి పరీక్షలు నిర్వ హించారు. కార్యక్రమంలో పీలేరు లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, కోశాధికారి జయచంద్రనాయుడు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పులిశేఖర్ అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో వాహనదారులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడపాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కారులో ప్రయాణించే వారు సీటుబెల్టు, ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేసి, జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, సిబ్బంది రిజ్వాన్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఆంధ్రుల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం దేశానికి ఉందని ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలే ఆయన భారతరత్నకు అర్హుడని చెప్పడానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజలకు అత్యవసరాలైన కూడు, గుడ్డ, గూడు ప్రతి వ్యక్తికి చెందాలని కృషి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడు, అపరమిత జ్ఞాన సంపన్నుడు, ఆర్థిక మేధావి, దేశం యొక్క దశ, దిశను మార్చిన మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం హర్షనీయమని, అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండలంలోని బ్రాహ్మణపల్లి 220 కెవి సబ్ స్టేషన్‌లో శనివారం రిపేర్ల కారణంగా 33/11 కెవి లైన్లకు సమీపంలో ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమం, సబ్‌స్టేషన్‌లో మరమత్తులు ఉన్నందున రాజంపేట టౌన్, రాజంపేట, పుల్లంపేట, పెనగలూరు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలు, 33/11 కెవి బ్రాహ్మణపల్లి, ఆకేపాడు, తాళ్ళపాక, హెచ్.చెర్లోపల్లి, కట్టకిందపల్లి, కొండోపల్లి, మందరం, పివిజి పల్లి, దొండ్లోపల్లి, రెడ్డిపల్లి, వత్తలూరు, బావికాడపల్లి, కొండూరు, పెనగలూరు, బెస్తపల్లి, టిజిపల్లి సబ్ స్టేషన్, వీటి పరిధిలో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డిఇఇ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

ప్రజలను మోసగిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

బిటి కళాశాలలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చిత్రపటాలకు వైసిపి నాయకులు పాలాభిషేకం చేయడం ఎంత వరకు సమంజసమని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో సిపిఐ మురళి, టిడిపి నాయకులు ఆర్జే వెంకటేష్, జనసేన నాయకులు కార్యకర్తలు, వీరమహిళలతో కలసి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన, మాట, నడవడిక అంత కుట్ర పూరితమేనని ఎంపీ మిథున్‌రెడ్డి బిటి కళాశాల ప్రభుత్వం పరం చేసేశామని ప్రజలని తప్పుదోవ పట్టించారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, సిపిఐ మురళి, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణం ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ, సరోజ, పట్టణ సెక్రటరీ నాగవేణి, జంగాల గౌతమ్, గండికోట లోకేష్, రూరల్ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర, కుమార్, లవన్న, రాజారెడ్డి, రూరల్ సెక్రటరీ జనార్దన్, నరేష్, విజయ్ కుమార్, గంగులప్ప పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులు

సైన్స్ ఫెస్టివల్‌లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి

9వ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాల విద్యార్థులు న్యూ ఏజ్ టెక్నాలజీ షోలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఇటీవల జాతీయ స్థాయిలో హర్యానాలో జరిగిన ఈ ఫెస్టివల్‌లో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) మూడవ సంవత్సరం చదువు తున్న విశ్వనాథ్, రెండవ సంవత్సరం చదువుతున్న ఆరిఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) మూడవ సంవత్సరం చదువుతున్న బిందుశ్రీ, జయశ్రీ ఆర్డునో కార్ ప్రోటోటైప్‌ను ఇందులో ప్రదర్శించి వివరించినందుకు గాను విద్యార్థులను ప్రశంసించినట్లు పేర్కొన్నారు. బ్యాటరీతో పనిచేసే ఆటోమేటిక్ సెల్ఫ్ డ్రైవ్ కార్ తయారీ విధానం దానికి సంబంధించిన ప్రోటో టైపును ఇందులో ప్రదర్శించినట్లు చెప్పారు. విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

విద్యార్థుల్లో ప్రమాణాల మెరుగుదలకు కృషి

ప్రజాశక్తి రాయచోటి

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, కనీస సామర్థ్యాల సాధనకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టినట్టు రాష్ట్ర పరిశీలకులు ఉపేంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య చేస్తున్న మాదిరి పాఠ్య బోధనను ఆసక్తిగా గమనించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి పై సామర్థ్యాలపై పలు ప్రశ్నలు వేశారు. విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక విద్యార్థి లైబ్రరీ నుండి పుస్తకాలను తీసుకుని విస్తృతంగా చదవాలన్నారు. చదివే అలవాటు పెంపొందడం వలన సబ్జెక్టు వారీగా సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అభ్యసనాభివృద్ధి కార్యక్రమంపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వార్షిక, పాఠ్య ప్రణాళిక, పీరియడ్ ప్రణాళికలను కలిగి ఉండాలన్నారు. సబ్జెక్టుల వారీగా నిర్దేశించిన సామర్థ్యాలను పరీక్షించి పిల్లల ప్రగతిని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఎఎంఒ రామకృష్ణ, అసిస్టెంట్ ఎఎంఒలు రామాంజుల్‌రెడ్డి, సమీవుల్లా, డిస్టిక్ కో-ఆర్డినేటర్ రెడ్డయ్య, ఎంఇఒలు బాలాజీ నాయక్, రమాదేవి, శ్రీనివాసులు, లిప్ ఆర్పీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధిలోని ప్రాథమిక వైద్యశాలలో శుక్రవారం డాక్టర్ మనీషా ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ రామచంద్రరెడ్డి పాల్గొన్నారు. 30 మంది గర్భిణులకు డాక్టర్ మనీషా, డాక్టర్ బిందులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు, గర్భిణులకు ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి నెల తొమ్మిదవ తేదీన మండలంలోని గర్భిణులు గైనకాలజీ ఎండి వైద్యులను పిలిపించి వైద్య పరీక్షలు నిర్వహించి, భోజన వసతి కల్పిస్తానని చెప్పారు. ఇటువంటి అవకాశాలను మండలంలోని గర్భిణులు సద్వినియం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, సర్పంచ్ స్వామి, సింగల్ విండో ప్రెసిడెంట్ రామాంజుల రెడ్డి, వైఎస్ఆర్‌సిపి జిల్లా బిసిసంఘం అధ్యక్షులు నాగభూషణం, సిహెచ్ఒ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ కల్పన, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బురకాయలకోట 132/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతులు చేస్తున్న కారణంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ మరమ్మతుల రీత్యా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి ఒంటి గంట తర్వాత యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

11న ఎపిటిఎఫ్ జిల్లా సమావేశం

ప్రజాశక్తి-కలికిరి

ఎపిటిఎఫ్ అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో పీలేరులోని జిల్లా పరిషత్ హైస్కూలు(మెయిన్)లో ఆదివారం నిర్వహించే సమావేశానికి ఉపాధ్యాయులు అందరూ హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఇలియాజ్, ప్రధాన కార్యదర్శి కుమార్‌యాదవ్‌లు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలు-విద్యా రంగంపై ప్రభావం అనే అంశంపై పెద్దలు సమక్షంలో సుదీర్ఘ చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకత్వం హృదయరాజు, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి , కార్యదర్శి చెంగల్రాయ మందడి, తిరుపతి, చిత్తూరు జిల్లాల నాయకత్వం, సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని వివిధ సమస్యలపై చర్చిస్తారని తెలిపారు.

దీర్ఘకాలిక రోడ్డు సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు


రోడ్డు పనులను పరిశీలిస్తున్న వైస్ ఎంపిపి

పట్టణంలోని కృష్ణాసాగర్‌లో నాలుగు రోడ్ల కూడలిలో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు సమస్యను ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి చొరవతో ఉప సర్పంచ్ తోట శివసాయి పరిష్కారం దిశగా పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిటిసి మహేష్‌రెడ్డి, వార్డు సభ్యులు రామచంద్రయ్య, రమేష్, నాగేంద్ర, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

తంబళ్లపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిటిసి మహేష్, సర్పంచ్ మహమ్మద్‌అలీలు తెలిపారు. శుక్రవారం రేణుమాకులపల్లెలో పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ మునికుమార్, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో 398 మందికి వైద్య చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

లక్కిరెడ్డిపల్లి : విభిన్న ప్రతిభావంతులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తామని భారత్ దివ్యాంగుల పార్టీ ఉపాధ్యక్షులు ముప్పాల వెంకటరామరాజు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 77 సంవత్సరాలుగా విభిన్న ప్రతిభావంతుల పట్ల వివక్ష చూపుతూ వచ్చాయని అందుకు కారణం విభిన్న ప్రతిభావంతులేనని, ప్రతి గల్లీకి ఒక సంఘం ఏర్పాటు చేయడం వల్ల ఐక్యత కొరవడిందని అఆన్నరు. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే దిశగా 11న ఆదివారం ఉదయం 10 గంటలకు రాయచోటి స్థానిక డైట్ కాలేజీలో అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చెప్పడమే కానీ ఆచరణలో శూన్యమని విమర్శిం చారు. విభిన్న ప్రతిభావంతులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవ వంతం చేయాలన్నారు.

దారి వదలాలని తహాశీల్దార్‌కు వినతి

రైల్వేకోడూరు : పట్టణ పరిధిలోని గంగమ్మ తల్లి జల్దికి వెళ్లేందుకు దారిని వదలాలని గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు శుక్రవారం ఇన్‌ఛార్జి తహాశీల్దార్ అమరేశ్వరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు గ్రామం పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం కోడూరు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ కలిసి గంగమ్మ జాతరను వైభవంగా జరుపుకుంటారని అన్నారు. మరుసటి రోజున గంగమ్మ తల్లిని జల్దికి తీసుకొని వెళ్లి పూజలు చేసుకుంటూ ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఆ రోడ్డును ప్రభుత్వ పొరంబోకులో ఉందని ఆటంకం కలిగి స్తున్నారని విన్నవించారు. గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు చందాలు వేసుకుని గంగమ్మ తల్లి జల్దికి వెళ్ళు దారిని స్వయంగా ఖర్చుపెట్టి రోడ్డు నిర్మించుకున్నామని అన్నారు. గంగమ్మ తల్లి పేరున కోడూరు గ్రామ పొలం సర్వే నెంబరు 649/1 విస్తీర్ణం 0.22 సెంట్లు జాగాను దస్తా వేజు నెంబర్ 526/2007 ద్వారా పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయించి ఉన్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్య క్రమంలో పోకల సుబ్బ రాయుడు, ఉంగరాల సభా పతి, సోడిశెట్టి భాస్కర్, పోతురాజు నవీన్, సుమన్, రాంబాబు, ఉంగరాల కృష్ణ,చంద్ర పాల్గొన్నారు.

మాటల్లో హామీ..కాగితాల్లో అంచనా

- దక్కని మిచౌంగ్ తుఫాను పరిహారం
- గతేడాది రబీలో రైతులకు నష్టాలు
- నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు


నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న అప్పటి కలెక్టర్ గిరీష (ఫైల్ ఫొటో)


తుఫాన్ వల్ల దెబ్బతిన్న అరటి (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు హడావిడి చేస్తారు. అన్ని విధాలుగా ఆదుకుంటామంటూ చెబుతారు. ప్రజా ప్రతినిధుల హామీలు మాటలకు అధికారుల లెక్కలు కాగితాలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. ముఖ్యంగా ఈ విషయంలో రైతులు ఎక్కువగా మోసపోతున్నారు. గతేడాది డిసెంబర్ నెలలో సంభవించిన తుఫాన్ ప్రభావం రైతులపై కంటిమీద కునుకు లేకుండా చేసింది. రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. కనీసం పరిహారం చెల్లిస్తే పెట్టుబడి పెట్టిన డబ్బులు అన్న వస్తాయని ఆశించిన అది కూడా దక్కక దిగాలు పడుతున్నారు. అష్ట కష్టాలు పడి ఆరుగాలం శ్రమించిన రైతన్న నిత్యం సమస్యల ఊబిలోనే కొట్టుమిట్టాడుతున్నాడు. ఓవైపు అప్పుల ఊబిలో కూరుకు పోతున్న మరోవైపు పెట్టుబడులు భారంగా మారుతున్న ఎలాగోలా సాగును నెట్టుకొస్తున్నారు. దిగుబడిపై ఆశగా ఎదురుచూసే రైతన్న పై ప్రకృతి విలయతాండవం చేస్తుంది. గ తేడాది అధిక వర్షాలు మిచాంగ్ తుఫాను దాటికి చేతికి అందిన అరటి, బొప్పాయి, తమలపాకు, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మళ్లీ రైతన్న ఆశతో సాగుకు శ్రీకారం చుట్టారు. డిసెంబర్ మొదటి వారంలో మిచోంగ్ తుఫాను రూపంలో ప్రకృతి విలయతాండవం చేసింది. రైతులను నిలువునా ముంచేసింది. ఏకంగా ఐదు రోజులు కురిసిన భారీ వర్షాలకు పంటలో నేలమట్టమయ్యాయి. అపార నష్టాన్ని చవిచూసిన రైతులకు ఊపిరాడని పరిస్థితులు. పొలాలను అధికారులు ప్రజా ప్రతినిధులు పరిశీలించి రైతులను ఆదుకుంటామని పరిహారం చెల్లిస్తామని చెప్పారు. నష్టాల ఊబిలో ఉన్న రైతు విధిలేని పరిస్థితిలో మరింత నష్టపోయిన దళారులనే నమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతులో వేడుకుంటున్నారు.

రూ.లక్ష నష్టపోయాం



తుఫాన్ వల్ల దాదాపు లక్ష రూపాయల నష్టపోయాం. అధికారులు, ప్రజా ప్రతినిధులు పంటను పరిశీలించి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరహారాన్ని వెంటనే విడుదల చేయిస్తామని తెలిపారు. ఇప్పటికి వరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు.

- నెల్లేపల్లి శివయ్య, రైతు.

త్వరగా పరిహారం అందించాలి



ప్రతి సంవత్సరం పర్యావరణ విపత్తు వల్ల పంట నష్టాలను చవిచూస్తూనే ఉన్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి కన్నీళ్లు తుడవడం తప్ప సమస్యను పరిష్కరించేవారు లేరు. అప్పుల భారంతో సతమతవుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారం త్వరగా అందించి ఆదుకోవాలి.

-కొమ్మ వెంకటరమణ, అరటి రైతు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు : జెసి


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి-కలికిరి

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సత్యాపురం, కలికిరి మానవ వనరుల కేంద్రం ప్రాంగణంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యుత్, ప్రహరీ, రాంప్, నీటి సదుపాయం సౌకర్యాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్థానిక ఓటర్లతో ఓటింగ్ విషయంలో ఏవైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పక్కన పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయ కుమారి, సిఐ మోహన్, ఎఎస్ఐ మధుసూదనాచారి,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు : పీలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై జెసి నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు తప్పని సరిగా ఉండేటట్లు చూడాలని చెప్పారు. ప్రతి సెక్టోరియల్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్ని విధిగా తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.కార్యక్రంలో ఎన్నికల నమోదు అధికారి ఎస్. రమా, తహశీల్దార్లు ఎస్. మహబూబ్ బాష, విజయ కుమారి, ప్రదీప్, నయాస్‌అహ్మద్, ఖాతిజున్ కుబ్రా పాల్గొన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కండి : ఇఒ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఎన్నికలకు అధికారులు సమాయత్తం కావాలని రైల్వేకోడూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి బి,లీలారాణి పేర్కొన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయ సభా భవనంలో పోలీసు, రెవెన్యూ,ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను, సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి పోలింగ్ పూర్తి వరకు అధికారులు గైర్హాజరు కాకుండా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట డిఎస్‌పి చైతన్య, సిఐ టి.బాబు, రూరల్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అమరేశ్వరి, ఐదు మండలాల ఎస్ఐలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న లీలారాణి

అగ్రస్థానంలో రామాపురం డ్వాక్రా సంఘాలు : ఎపిఎం

ప్రజాశక్తి-రామాపురం


మాట్లాడుతున్న దేవసేన

జిల్లాలోనే రామాపురం మండలంలో డ్వాక్రా సంఘాలు జిల్లాలోని 90శాతం అభివృద్ధి దశలో అగ్రస్థానం నిలిచిందని వెలుగు ఎపిఎం దేవసేన అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలే కరులతో మాట్లాడుతూ తాను చేరక మునుపు సంఘాలు బలహీనంగా ఉన్నాయని, తాను చేరాక మరింత అభివృద్ధి దశలో పెరిగా యని అన్నారు. మండలంలో ఉన్న 740 సంఘాలు కచ్చి తంగా పని చేస్తున్నాయని తెలిపారు. పస్తుతం ఆసరా కింద అన్ని గ్రూపులకు రూ.13.12కోట్లు, స్త్రీనిధి కింద 258 గ్రూపు లకు రూ.6.25కోట్లు, ఉన్నతి ఎస్‌సి, ఎస్‌టి పథకంకింద 31 సంఘాలకు రూ.4.75 లక్షలు .జగనన్న తోడు కింద 235 సంఘాలకు రూ.2.35కోట్లు, హౌసింగ్ లోన్ కింద 1221 సభ్యులకు 4.25 కోట్లు, బ్యాంకు ద్వారా 592 గ్రూపులకు రూ.34.15 కోట్లు బ్యాంకు రుణాలు మం జూరు అయ్యాయని తెలిపారు. టార్గెట్ 18 కోట్లు ఉండేదని ఈ ఏడాది పెరిగిందన్నారు. చేయూత జీవనోపాధి కింద 109 గ్రూపులకు రూ.1.9కోట్లు, మండలంలో ప్రస్తుతం పది పాల కేంద్రాలు ఏర్పాటు కాగా మళ్లీ కొత్తగా పది పాల కేంద్రాలు పెరిగాయని తెలిపారు. ఆవు పాలు వెన్నశాతం ఒక్క లీటరు రూ.55, గేద పాలు లీటరు రూ.87 రూపాయలు చొప్పున రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. పాల కేంద్రాల్లో ఉండే రైతులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు రైతులకు డబ్బులు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రంగాలలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న గ్రూపులు ఒక్క సంఘం కూడా అప్పు లేదని గ్రామ మండల సమక్షంలో కూడా సక్రమంగా జరుగు తున్నాయని తెలిపారు.

సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దే

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు


రాష్ట్రంలో అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ములకలచెరువు మండలంలోని మద్దినేనిపల్లి గ్రామ పంచాయతీలోని గ్రామాలలో గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ అభి వృద్ధి ఫలాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా, అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు వికలాంగుల పెన్షన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా మరిన్నీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నిత్యం ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతోందని, ప్రజలకు కావలసిన అవసరాలను ఎప్పటికప్పుడు నెరవేరు స్తున్నామని అన్నారు.


గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమం కోసం మళ్లీ వైసిపిని ఆదరించాలని, మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు తోడ్పాటు నందించాలని కోరారు. కార్యక్ర మంలో ఎంపిపి సాయిలీలా, ఉమామహేశ్వర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మద్దినాయునిపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణప్ప, అధికారులు, వైసిపి నాయకులు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

బిసిలను ఆదుకునేది టిడిపి ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్


శంకర్‌యాదవ్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

రాష్ట్రంలో బిసి వర్గానికి ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత టిడిపిదేనని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కన్వీనర్ జిట్టా వెంకటరమణ అధ్యక్షతన జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర యాదవ్ మాట్లాడుతూ బిసిలను ఆదుకునేది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. జగన్ ప్రభుత్వం బిసిలను వెన్నుపోటు పొడిచిందని, బిసి కులాలకు ఒక్క గౌరవ ప్రదమైన పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్క బిసి కార్పొరేషన్‌ను ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ తగ్గించారని అన్నారు. చాలా మంది హత్యకు గురయ్యారని, 2500 మంది పైన దాడులు చేశారని అన్నారు. నిరుద్యోగులకు 70వేలకు పైగా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదని చెప్పారు. బిసి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి అన్యాయం చేశారని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు ఐదేళ్ల కాలంలో తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా శంకర్ యాదవ్ రెండు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, రాబోయే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన కో-ఆర్డినేటర్ సాయినాథ్, పోల్ కో-ఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, రాష్ట్ర వడ్డెర సాధికార సభ్యుడు పల్లపు నాగార్జున, రాష్ట్ర బిసిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్‌బాబు, . వల్లిగట్ల వెంకటరమణ, రాయచోటి రజక సాధికార కన్వీనర్ జ్ఞానమూర్తి, రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకరపు జయరాం, మేకల రెడ్డి శేఖర్, రాష్ట్ర యాదవ బిసి సెల్ ఉపాధ్యక్షుడు కోమటం నాగరాజు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వాల్మీకిపురం: నులిపురుగు మాత్రలను మింగిస్తున్న డిసి డాక్టర్ లోకవర్ధన్

నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి- కలకడ

విద్యార్థులకు నులిపురుగల మందులు వేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షిద్దామని మండల మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కలకడ, ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఎర్రయ్యగారిపల్లి, బాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) అంగన్వాడీ కేంద్రాలను, దేవలపల్లి, పాపిరెడ్డిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంగన్వాడీల కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అల్బెండజోల్ మాత్రలు మిగించాలని సూచించారు. ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 1403 మంది పిల్లలకు గాను1371 మందికి, కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 11650 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను మింగిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలకడ వైద్యాధికారిమల్లికార్జున, ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, హెల్త్ ఎడ్యుకేషన్ రాజమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

తంబళ్లపల్లి: డి వార్మింగ్ డే సందర్భంగా మండలంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. కోసవారిపల్లె పిహెచ్‌సి డాక్టర్ అనుపమ ఆధ్వర్యంలోమాత్రలు పంపిణీ జరిగింది. 19 సంవత్సరాల లోపు పిల్లలు మండలంలో 5,625 పిల్లలకు గాను 5,412 పిల్లలకి ఈ మాత్రలు మింగిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒఆనంద్ కుమార్, ఎంఇఒ త్యాగరాజు, పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా ఆరోగ్యశ్రీ డిసి డాక్టర్ లోకవర్ధన్ ఆధ్వర్యంలో చింతపర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్


ధ్వంసం చేసిన నాటుసారా ఊటను చూపుతున్న పోలీసులు

400 లీటర్ల సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-కలికిరి

400 లీటర్ల సారా ఊటను తన సిబ్బంది సహాయంతో ధ్వంసం చేసినట్లు సిఐ మోహన్ తెలిపారు. మండలంలోని గుట్టపాలెం పంచాయతీ బర్నేపల్లి సమీపంలోని వసంతరాయుని గుట్టలో సోదాలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా సారా తయారు చేసినా, అమ్మకం జరిగినా అలాంటి వారిని ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మధుసూదనా చారి, హెడ్ కానిస్టేబుల్ మదన మోహన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, కొండప్ప, పిసిలు నాగరాజా, అమర, నాగభూషణ, జిలాని, దినేష్, రాజేష్, గిరి, హోంగార్డు నిజాం, మధుబాబు, ప్రతాప్ పాల్గొన్నారు.

పది మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా, ఎన్‌పి.కుంట మండలం, మండెంవారిపల్లి చెందిన దేవేంద్ర మండల కేంద్రమైన గాలివీడు బస్టాండ్ ఆవరణంలో పది మద్యం బాటిళ్లుకలిగి ఉండటంతో అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్టు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండల కేంద్రంలో సంత గేట్ ఎదురుగా అక్రమంగా మద్యం అమ్ముతున్న పార్వతమ్మ అనే మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఆమెవద్దనుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెండు బైక్‌లు ఢీ : విఆర్ఎ మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ పూలతోటవంక సమీపంలో శుక్రవారం రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో కల్పనాయునీ చెరువు విఆర్ఎ తొట్టి సుబ్బరాయుడు(70) అక్కడికక్కడే మృతి చెందదగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ విఎల్.ప్రసాద రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామం చెందిన విఆర్ఎ తొట్టి సుబ్బరాయుడు ఇంటి వద్ద నుంచి స్కూటీలో మేదరపల్లికి బయలుదేరాడని తెలిపారు. మార్గమధ్యం పూలతోటవంక సమీపానికి రాగానే ఎదురుగా మేదరపల్లి నుంచి నీలకంఠరావుపేటకునలుగురు బైక్‌లో వస్తూ స్కూటీని ఢీకొన్నారని తెలిపారు. ఈ ప్రమాదంలో విఆర్ఎ తోటి సుబ్బరాయుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మరో ముగ్గురు సత్యనారాయణ, ఆయన భార్య వాణి, కుమారుడు శ్రీనివాసులులకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహ నంలో కడప రిమ్స్‌కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆస్పత్రికితరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహేతర సంబంధంతోనే హత్య

-పాతిపెట్టిన మృతదేహానికి శవపరీక్ష

ప్రజాశక్తి-మదనపల్లి


శ్రీనివాసులు(ఫైల్ ఫొటో)

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను హత్యచేసి అడవిలో పూడ్చిపెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండల పరిధిలోని చీకలబైలుకు చెందిన శ్రీనివాసులు, గీతలు భార్య భర్తలని తెలిపారు. వీరికి పాలు పోస్తున్న ప్రసాద్ అనే వ్యక్తితో గీత పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధంగా మారిందని అన్నారు. ఈ విషయం తెలుసు కున్న భర్త శ్రీనివాసులు భార్య గీతను పలుమార్లు హెచ్చరించాడని పేర్కొన్నారు. ఎలాగైనా భర్త అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రియుడు ప్రసాద్‌తో కలిసి పతకం ప్రకారం శ్రీనివాసులును నమ్మించి మల్లెపాడు సమీపంలోని దోనబైలు అడవికి తీసుకెళ్లి హత్యచేసి అడవిలో పూడ్చి పెట్టారని తెలిపారు. మృతుడి బంధువులు శ్రీనివాసులు ఆచూకీ కనిపించ లేదని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. భార్యపై అనుమానంతో విచారించగా హత్య వ్యవహారం బయటపడిందన్నారు. శుక్రవారం అడవిలో పూడ్చిపెట్టిన మృతదేహానికి తహశీల్దార్ రమాదేవి సమక్షంలో వైద్యులు అక్కడే శపరీక్ష చేసి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.